జీవనోపాధులు
... భవితవ్యం

ఆగస్టు 2016

‘క్షేత్రం’

# సింధూ-గంగా మైదానం

సింధూ-గంగా మైదాన ప్రాంతం 225 మిలియన్ హెక్టార్ల సారవంతమైన నేలను కలిగి ఉంది. దీనిని సింధు-గంగా మైదానాలు మరియు ఉత్తర భారత నదీమైదానాలు అని కూడా అంటారు. ఈ మైదాన ప్రాంతాలు ఎక్కువగా భారతదేశపు ఉత్తర, తూర్పు భాగాలలో, పాకిస్తాన్ పశ్చిమ ప్రాంతంలో మరియు బంగ్లాదేశ్ అంతటా వ్యాపించి ఉన్నాయి. ఈ ప్రాంతానికి ఇక్కడ ప్రవహించే ప్రధాన నదులైన సింధూ, గంగా నదుల పేరిట ఆ పేరు వచ్చింది. ఈ మైదాన ప్రాంతంలో అనేక ప్రధాన పట్టణ ప్రాంతాలున్నాయి. సింధూ-గంగా మైదాన ప్రాంతానికి ఉత్తరాన అనేక నదులకు నెలవైన హిమాలయాలు ఉండడం చేత, మరియు ఈ రెండు నదుల సారవంతమైన ఒండ్రుమట్టి నేలల వల్ల, కోట్లాది మంది ప్రజలు తమ జీవితం, జీవనోపాధుల కొరకు ఈ మైదాన ప్రాంతం మీద ఆధారపడుతున్నారు.



సింధూ-గంగా మైదాన ప్రాంతం 225 మిలియన్ హెక్టార్ల సారవంతమైన నేలను కలిగి ఉంది. దీనిని సింధు-గంగా మైదానాలు మరియు ఉత్తర భారత నదీమైదానాలు అని కూడా అంటారు. ఈ మైదాన ప్రాంతాలు ఎక్కువగా భారతదేశపు ఉత్తర, తూర్పు భాగాలలో, పాకిస్తాన్ పశ్చిమ ప్రాంతంలో మరియు బంగ్లాదేశ్ అంతటా వ్యాపించి ఉన్నాయి. ఈ ప్రాంతానికి ఇక్కడ ప్రవహించే ప్రధాన నదులైన సింధూ, గంగా నదుల పేరిట ఆ పేరు వచ్చింది. ఈ మైదాన ప్రాంతంలో అనేక ప్రధాన పట్టణ ప్రాంతాలున్నాయి. సింధూ-గంగా మైదాన ప్రాంతానికి ఉత్తరాన అనేక నదులకు నెలవైన హిమాలయాలు ఉండడం చేత, మరియు ఈ రెండు నదుల సారవంతమైన ఒండ్రుమట్టి నేలల వల్ల, కోట్లాది మంది ప్రజలు తమ జీవితం, జీవనోపాధుల కొరకు ఈ మైదాన ప్రాంతం మీద ఆధారపడుతున్నారు.

ఈ మైదాన ప్రాంతాలు అనేక పురాతన నాగరికతలకు ఉదా. సింధూ నాగరికత, గుప్తులు, కనౌజ్, మగధ నుంచి మౌర్యుల వరకు అనేక సామ్రాజ్యాలకు సాక్ష్యాలుగా ఉన్నాయి. అంతే కాకుండా, ఈ మైదాన ప్రాంతం మొఘలులు, ఢిల్లీ సుల్తానులు, ఇతర సామ్రాజ్యాలకు తమదైన భౌగోళిక, రాజకీయ కేంద్రాలుగా ఉండేవి. గతంలో సింధూ-గంగా మైదాన ప్రాంతంలో ఇండో-ఆర్యన్ భాష ఉండేది. కానీ నేడు బెంగాలీ, హిందీ, హిందుస్థానీ, ఉర్దూ భాషలు ప్రధానంగా ఉన్నాయి. వీటితో పాటు ఒకదానితో ఒకటి సంబంధం కలిగిన అనేక రకాల ప్రాంతీయ భాషలనూ నేడు మనం చూడవచ్చు.

కొద్ది మంది భౌగోళిక శాస్త్రవేత్తలను బట్టి, సింధూ-గంగా మైదాన ప్రాంతాన్ని సింధు, పంజాబ్, దోబ్, మరియు బెంగాల్ ప్రాంతాలుగా విభజించవచ్చు. అయితే ఇతర నిర్వచనాలను బట్టి, సింధూ-గంగా మైదాన ప్రాంతం ఢిల్లీ పర్వతశ్రేణుల ద్వారా రెండు జలననిర్గమన పరీవాహక ప్రాంతాలుగా విభజించబడి ఉంది. పశ్చిమ ప్రాంతంలో పంజాబ్ ఉండగా, తూర్పు ప్రాంతంలో గంగా-బ్రహ్మపుత్ర జలననిర్గమన వ్యవస్థ ఉంది. వీటి మధ్య అంతరం కేవలం సముద్ర మట్టానికి 300 మీటర్ల ఎత్తు కావడం వల్ల, ఈ రెండు జలనిర్గమన ప్రాంతాల మధ్య సింధూ-గంగా మైదాన ప్రాంతం అవిచ్ఛిన్నంగా ఉందన్న భావనను కల్పిస్తుంది. గంగా మైదాన ప్రాంతంలోని మధ్యభాగం పశ్చిమాన యమునా నది నుంచి, తూర్పున పశ్చిమ బెంగాల్ వరకు విస్తరించి ఉంది.

గంగా మైదానం ఉత్తరాన కాశ్మీర్ నుంచి; పశ్చిమాన పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రొవిన్షియల్ మరియు ఆరావళి శ్రేణి; తూర్పున అస్సాంలోని హిమాలయ అడుగు భాగం మరియు బంగ్లాదేశ్; దక్షిణాన చోటా నాగ్‌పూర్ పీఠభూమి వరకు విసరించి ఉంది. నేపాల్‌లోని సారవంతమైన నేలలు ఈ మైదాన ప్రాంతానికి కొనసాగింపే. ఇక్కడ బియాస్, చంబల్, చీనాబ్, గంగా, గోమతి, సింధు, రావి, సట్లెజ్, యమునా నదులు కనిపిస్తాయి. ఈ మైదాన ప్రాంతాలలోని సారవంతమైన ఒండ్రు మట్టి, ప్రపంచంలోనే అత్యంత సుసంపన్నమైన నేలలో దీనిని ఒకటిగా చేస్తున్నాయి. అందువల్లే ఇక్కడి గ్రామీణ ప్రాంతాలు అత్యంత ఎక్కువ జనసాంద్రత కలిగి ఉన్నాయి. ఈ మైదాన ప్రాంతాలను మహా మైదాన ప్రాంతాలు అని కూడా పిలుస్తారు.

ఇవి సింధు, గంగా-బ్రహ్మపుత నదీ వ్యవస్థకు చెందిన భారీ వరద మైదాన ప్రాంతాలు. ఇవి హిమాలయ ప్రాంతాలకు సమాంతరంగా పశ్చిమాన జమ్మూకాశ్మీర్ నుంచి తూర్పున అస్సాం వరకు విస్తరించి ఉన్నాయి. ఈ నదీ వ్యవస్థలు ఎక్కువగా ఉత్తర, తూర్పు భారతదేశంలో కలుస్తాయి.

మొత్తం 270,000 మైళ్ల మేర విస్తరించి ఉన్న ఈ మైదాన ప్రాంతాలు వెడల్పుపరంగా కొన్ని వందల కిలోమీటర్ల తేడాను కలిగి ఉన్నాయి. నేల స్వభావంపరంగా వీటిని నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి –

**బాబర్ బెల్ట్:** ఇవి హిమాలయ అడుగుభాగానికి పక్కన ఉన్నాయి. ఇవి పెద్ద పెద్ద బండరాళ్లు, గులకరాళ్లను కలిగి ఉంటాయి. ఈ ప్రదేశంలోని రాళ్లు రంధ్రాలు కలిగి ఉంటాయి. ఇక్కడ భూమి లోపల నీటి ప్రవాహం ఉంటుంది. ఈ ప్రాంతం వెడల్పు 7-15 కిలోమీటర్ల వరకు ఉంటుంది.

**తెరాయ్ బెల్ట్:** ఇది భాబర్ బెల్ట్‌కు పక్కగా ఉంటుంది. చాలా తడిగా, దట్టమైన అడవులతో నిండి ఉంటే ఈ ప్రాంతం తాజా ఒండ్రుమట్టి నిక్షేపాలను కలిగి ఉంటుంది. ఇక్కడ ఏడాది పొడవునా భారీ వర్షాలు కురుస్తుంటాయి. ఇక్కడ అనేక రకాలైన జంతుజాలం కనిపిస్తుంది.

**బంగర్ బెల్ట్:** ఇది పురాతన ఒండ్రుమట్టి నేలలను కలిగి ఉంటుంది మరియు వరద ప్రాంతాల బురద నేలల ఆనవాళ్లను కలిగి ఉంటుంది. దీనిలో లాటరైజ్ ఖనిజాలు ఎక్కువగా ఉన్నాయి.

**ఖదీర్ బెల్ట్:** ఇది బంగర్‌బెల్ట్‌కు లోతట్టు ప్రాంతాలలో ఉంటుంది. ఇది బురదనేలలతో కూడి ఉంటుంది. ఈ మైదాన ప్రాంతాల గుండా ప్రవహించే నదుల వల్ల ఈ మట్టి అక్కడ చేరుతుంది. ఆసక్తికరం ఏమిటంటే, ప్రపంచంలో అత్యంత సుసంపన్నమైన ఒండ్రుమట్టిని కలిగిన సింధూ-గంగా మైదాన ప్రాంతం పల్లంగా, ఎలాంటి చెట్లూ లేకుండా ఉంది. భూగర్భ జల వనరులు ఎక్కువగా ఉన్నందువల్ల ఇక్కడ కాలువల ద్వారా నీటి పారుదల చేపడుతున్నారు. అందువల్ల ఇవి ప్రపంచంలోనే అతి ఎక్కువగా వ్యవసాయం చేయబడుతున్న నేలలుగా మరియు అత్యంత ఎక్కువ జనసాంద్రత కలిగిన ప్రదేశాలుగా గుర్తింపు పొందాయి.

పాకిస్తాన్‌లోని సింధూ నది వల్ల ఏర్పడిన ఈ ఒండ్రుమట్టి మైదాన ప్రాంతం పంజాబ్, హర్యానాల వరకు అక్కడి నుంచి బంగ్లాదేశ్‌లోని గంగానది వరకు విస్తరించి, దేశంలోనే అత్యంత సారవంతమైన ప్రదేశంగా పేరు పొందింది. స్థలాకృతిపరంగా చూసినప్పుడు, ఈ మైదాన ప్రాంతం ఏకరూపత కలిగి ఉంటుది. వరద ప్రవాహ గట్లు, నదీక్షయం, నదీ ప్రవాహ మార్గాలలోని మార్పులపరంగా ఇవన్నీ ఒకే రకంగా కనిపిస్తాయి. పశ్చిమం వైపు నుంచి తూర్పుకు వెళ్లే కొద్దీ వర్షపాతం పెరుగుతూ పోతుంది. పంజాబ్ మైదాన ప్రాంతంలో ఇది సుమారు 600 మిల్లీమీటర్లు ఉంటే, గంగా, బ్రహ్మపుత మైదాన ప్రాంతాలలో ఇది 1500 మిల్లీమీటర్ల వరకు ఉంటుంది. ప్రపంచంలోని అతి ఎత్తైన పర్వత శ్రేణులైన హిమాలయ పర్వతాలు పాకిస్తాన్, భారత్, నేపాల్, భూటాన్, బర్మాల ఉత్తర సరిహద్దుల వరకు విస్తరించి ఉన్నాయి. భౌగోళికంగా ఇవి భారత ఉపఖండం, ఆసియాతో ఢీ కొనడం వల్ల ఏర్పడ్డాయి.

జీవవైవిధ్యపరంగా ఈ మైదాన ప్రాంతం అత్యంత సుసంపన్నమైనది. ఇక్కడ అతి విస్తృతమైన వృక్షజాతులు, జంతుజాలాన్ని గమనించవచ్చు. ఈ మైదాన ప్రాంతాలు శాకాహార జీవాలైన భారతీయ, జావన్, సుమత్రా ఖడ్గమృగాలకు ఆవాసంగా ఉన్నాయి. ఈ ప్రాంతంలోని గడ్డిమైదానాలు నేటి ఆఫ్రికాను తలపిస్తాయి. ఇక్కడ గాజిల్ జింక, దున్నపోతు, ఖడ్గమృగాలు, ఏనుగులు, సింహాలు, నీటి ఏనుగులను చూడవచ్చు.

ఇక అటవీ ప్రాంతాలలో అనేక జాతుల ఎలుగు బంట్లు, జింకలు, తేమ శాతం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో నీటి దున్నపోతులను చూడవచ్చు. గంగా నదిలో ఘరియల్, మగ్గర్ మొసళ్లు, 'రివర్ డాల్ఫిన్'లను చూడవచ్చు. ఇవి చేపల జనాభాను, నదిని దాటుతూ ఉండే జంతువుల జనాభాను ఎప్పటికప్పుడు అదుపులో ఉంచుతుంటాయి. ఇక్కడి ఔషధపరంగా ఎంతో విలువైన అనేక రకాల వృక్షజాతులను చూడవచ్చు.

థార్ ఎడారి, ఆరావళీ పర్వతాలు సింధు, గంగా నదీ మైదాన ప్రాంతాల మధ్యనే ఉన్నాయి. ఆరావళీ పర్వతాలలో మౌంట్ అబూ అతి ఎత్తైన పర్వతం (5650 అడుగులు). ఈ మైదాన ప్రాంతాలలో బ్రహ్మపుత్రా నది అతి పెద్దది. కానీ ఇది చాలా మెల్లగా కదులుతుంది. ఈ నది మధ్యలో అనేక ద్వీపాలు ఏర్పడి ఉంటాయి. సింధూ-గంగా మైదాన ప్రాంతాలు అనేక పట్టణ కేంద్రాలకు నెలవుగా ఉన్నాయి. మరీ ప్రత్యేకించి నదుల ఒడ్డున లేదా నదుల సంగమం వద్ద. ఉదా: సింధూ లోయలో వర్ధిల్లిన హరప్పా నాగరికత, పశ్చిమ గంగా మైదాన ప్రాంతంలో వర్ధిల్లిన వేద సంస్కృతి మొద. గంగా మైదానంలో ఉన్న కొన్ని ప్రముఖ నగరాలు – బనారస్, అలహాబాద్, ఆగ్రా, ఢిల్లీ, పాటలీపుత్ర. పూర్వకాలంలో పాటలీపుత్ర మౌర్యులు, సుంగాలు, గుప్తులు, ఇతర సామ్రాజ్యాలకు రాజధానిగా ఉండేది. గంగా మైదాన ప్రాంతానికి పశ్చిమాన ఢిల్లీ ఉంది. ఇక్కడ అనేక ముఖ్యమైన యుద్ధాలు ఉదా: కురుక్షేత్ర, తారైన్, పానిపట్ యుద్ధాలు జరిగాయి. ఈ మైదాన ప్రాంతంలోని సారవంతమైన నేలలు, సంపద కారణంగా ఇది నిరంతరం విదేశీ చొరబాటుదారుల దృష్టిని ఆకర్షించేది. గంగా-యమునల మధ్య ఉన్న ప్రాంతం కొరకు ఎక్కువగా పోరాటాలు జరిగేవి. ఈ ప్రాంతంలోని నదులు వాణిజ్యం, సమాచార సరఫరా విషయలో ముఖ్యపాత్రను పోషించేవి. ఆ రోజుల్లో రహదారులు పెద్దగా లేనందువల్ల జలరవాణా ఎక్కువగా ఉండేది. భారతదేశానికి ఈస్టిండియా కంపెనీ వచ్చే వరకు నదులే మనుషుల మధ్య ప్రధానమైన సమాచార స్రవంతిగా ఉండేవి.

సింధూ-గంగా మైదాన ప్రాంతాలలోని ఒండ్రుమట్టి నేలలు అత్యంత సారవంతమైనవి. ఇవి దేశంలోని ఉత్తర, తూర్పు, మధ్య భారతదేశంలో విస్తరించి ఉన్నాయి. ఇవి సుమారు 43.7 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నాయి. ఎనిమిది వ్యవసాయ-పర్యావరణ ప్రాంతాలలో ఒకటిగా, 14 వ్యవసాయ-పర్యావరణ ఉప ప్రాంతాలలో ఒకటిగా ఉన్నాయి. ఈ ఒండ్రుమట్టి నేలలు మొత్తం దేశ విస్తీర్ణంలో 13శాతంగా ఉన్నాయి. దేశంలోని సుమారు 40 శాతం మంది ప్రజలకు అవసరమైన 50 శాతం ఆహార ధాన్యాలు ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. వ్యవసాయపరంగా, ఈ మైదాన ప్రాంతాలు చాలా సుసంపన్నమైనవి. సింధూ-గంగా మైదానంలో వరి, గోధుమ పంటలను మార్చిమార్చి పండిస్తారు. ఇతర పంటల విషయానికి వస్తే మొక్కజొన్న, చెరుకు, పత్తి ప్రధానమైన పంటలు. ఈ ప్రాంతంలో వర్షపాతం ఎక్కువగా నైరుతి రుతుపవనాల వల్లే వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. హిమాలయాల నుంచి ఉద్భవిస్తున్న నదులు నీటి పారుదల వ్యవస్థకు ప్రధాన వనరుగా ఉన్నాయి. నిరంతరం పెరుగుతున్న జనాభా కారణంగా, ఈ ప్రాంతంలో భవిష్యత్తులో తీవ్ర నీటి సంక్షోభం తలెత్తే ప్రమాదం కనిపిస్తోంది.

సింధూ-గంగా సారవంతమైన నేలల్లో నివసించే ప్రజల జీవనోపాధుల్లో సమగ్రమైన వ్యవసాయ పద్ధతులున్నాయి. ఇక్కడి పంటలు, పశువులు పరస్పర సంబంధంకలిగి ఉంటాయి. ఇక్కడి ప్రాంతాలు గ్రామీణ జీవనోపాధుల పరంగా గోధుమ-గేదె వ్యవసాయ పద్ధతుల మీద ఆధానపడి ఉంటాయి. ఇక్కడ గోధుమను ఎక్కువగా పండిస్తారు. పశుసంపద విషయానికి వస్తే ఇక్కడ గేదెలు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడి సారవంతమైన నేలల్లో పంటల పెంపకం ప్రధానమైన కార్యకలాపం. ఇక్కడి కుటుంబాలకు సొంతంగా పొలాలుంటాయి లేదా వాటిని కౌలుకు తీసుకోవడం జరుగుతుంది. నీటిపారుదల సౌకర్యాల కారణంగా ఇక్కడ ఏడాదికి రెండు పంటలను పండిస్తారు. ప్రతి సీజన్‌లో ఒకో రకం పంటను పండిస్తారు. ఖరీఫ్ సీజన్‌లో వరి, తృణధాన్యాలు, నూనెగింజలు, దాణా పంటలు, చక్కెర, పండ్ల తోటలు, ఇతర కాయధాన్యాలను పండిస్తారు. ఇక్కడ అనేక ప్రాంతాలను గమనిస్తే దాణా పంటలుగా ఎక్కువగా జొన్నను పండిస్తారు. దీన్ని బట్టి ఇక్కడి ప్రజలు పశువులకు ఇచ్చే ప్రాధాన్యతను, ఇక్కడ ప్రత్యామ్నాయ దాణా వనరులు లేకపోవడాన్ని సూచిస్తుంది. గేదెలు కాకుండా ఇక్కడి భూమి లేని రైతులు గుర్రాలు, ఒంటెలు, మేకలు, గొర్రెలు, పందులులాంటి పశువులను కూడా పెంచుతారు. మైదాన ప్రాంతాలలో వ్యవసాయేతర జీవనోపాధులు కూడా చేపడతారు.

లోతట్టు గంగా మైదానంలో ఆకురాల్చు అడవులు విస్తారంగా ఉన్నాయి. ఇవి భారతదేశంలోని తూర్పు ప్రాంతం, బంగ్లాదేశ్‌లలో విస్తరించి ఉన్నాయి. ఇవి ఎక్కువ భాగం బంగ్లాదేశ్‌లోను, మన దేశంలోని పశ్చిమబెంగాల్, బీహార్, త్రిపురలతో పాటు పక్కనే ఉన్న అస్సాం, ఉత్తరప్రదేశ్, ఒడిషా రాష్ట్రాలలో 254,100 చదరపు కిలోమీటర్లు (98,100 చదరపు మైళ్లు) మేర విస్తరించి ఉన్నాయి. ఈ ప్రాంతం ఉత్తర భాగం హిమాలయాల అడుగుభాగం వరకు విస్తరించి, తెరాయ్-దౌర్ పచ్చికబయళ్లు, గడ్డిభూములను సరిహద్దుగా కలిగి ఉంది. అసోంలోని బ్రహ్మపుత్ర లోయకు చెందిన పై భాగం అర్ధ-హరితారణ్యాలకు నెలవుగా ఉంది. ఇక్కడ అనేక శతాబ్దాలుగా సుసంపన్నమైన 'ఎకో రీజియన్' ఉండగా, స్థానిక ప్రజలు అడవులను కొట్టివేయడం కారణంగా, ప్రస్తుతం దానిలో 3% మాత్రమే అడవుల రూపంలో మిగిలి ఉంది. నేడు వారణాశికి దక్షిణాన ఒక పెద్ద అటవీ ప్రాంతం మినహా కేవలం కొన్ని ముక్కలుగా మాత్రమే అటవీ ప్రాంతం మిగిలి ఉంది. 1997లో ప్రపంచ వన్యప్రాణి నిధి (WWF) ఈ ఎకో రీజియన్‌లో 40 రక్షిత ప్రాంతాలను గుర్తించింది. వీటి మొత్తం విస్తీర్ణం సుమారు 70,000 చదరపు కి.మీ. లేదా మొత్తం ఎకో రీజియన్ విస్తీర్ణంలో 7%. ఈ రక్షిత ప్రాంతాలలోని సగానికి పైగా ప్రాంతాలు 100 కిలోమీటర్లకన్నా తక్కువగా ఉన్నాయి. అవి –

* గౌతమ బుద్ధ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బీహార్ (140 చదరపు కి.మీ. ఇది చోటా నాగ్‌పూర్ ఆకురాల్చు అడవులలోకి విస్తరించి ఉంది)

* ఉదయ్‌పూర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బీహార్ (50 చ.కి.మీ)

* కైమూర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బీహార్ (2,370 చ.కి.మీ)

* చంద్రప్రభ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, ఉత్తరప్రదేశ్ (80 చ.కి.మీ)

* రాజ్‌గిర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బీహార్ (290 చ.కి.మీ)

*కైమూర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, ఉత్తరప్రదేశ్ (120 చ.కి.మీ)

* వాల్మీకి జాతీయ పార్కు, బీహార్ (230 చ.కి.మీ.ఇది హిమాలయ ఉష్ణమండల, వెడల్పాటి ఆకుల అడవులలోకి విస్తరించి ఉంది)

* రాజ్‌గంజ్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, పశ్చిమబెంగాల్ (40 చ.కి.మీ)

* కబర్తల్ పక్షి సంరక్షణ కేంద్రము, బీహార్ (30 చ.కి.మీ)

* రామ్‌సాగర్ జాతీయ పార్కు, బంగ్లాదేశ్ (10 చ.కి.మీ)

* విక్రమ్‌శిల గంగా డాల్ఫిన్ సంరక్షణ కేంద్రము, బీహార్ (160 చ.కి.మీ)

* నక్తి డ్యామ్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బీహార్ (200 చ.కి.మీ)

* నరేంద్రపూర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, పశ్చిమబెంగాల్ (90 చ.కి.మీ)

* జల్దపారా జాతీయ పార్కు, పశ్చిమబెంగాల్ (70 చ.కి.మీ)

* చలన్ బీల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (170 చ.కి.మీ)

* బిల్ భాటియా వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (30 చ.కి.మీ)

* మధుపూర్ జాతీయ పార్కు, బంగ్లాదేశ్ (110 చ.కి.మీ)

* హిల్ హావోర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (100 చ.కి.మీ)

* రోవా వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, త్రిపుర (10 చ.కి.మీ)

* భవల్ జాతీయ పార్కు, బంగ్లాదేశ్ (90 చ.కి.మీ)

* రెమా–కలెంగా వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (50 చ.కి.మీ)

* గుమ్తి వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, త్రిపుర (420 చ.కి.మీ)

* సెఫహిజల వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, త్రిపుర (20 చ.కి.మీ)

* తృష్ణ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, త్రిపుర (270 చ.కి.మీ)

* ఐలా బీల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (30 చ.కి.మీ)

* కవాడిఘి హావోర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (10 చ.కి.మీ)

* ధకార్ హావోర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (40 చ.కి.మీ)

* డుబ్రియార్ హావోర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (20 చ.కి.మీ)

* ఎరాలీ బీల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (10 చ.కి.మీ)

* హకాలుకి హావోర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (160 చ.కి.మీ)

* కవాడిఘి హావోర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (160 చ.కి.మీ)

* కురి బీల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (30 చ.కి.మీ)

* మేడా బీల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (20 చ.కి.మీ)

* రాజ్‌కండి వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (50 చ.కి.మీ)

* తన్‌గువా హావోర్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (160 చ.కి.మీ)

* పశ్చిమ భానుగాచ్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (50 చ.కి.మీ)

* హజారికిల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (30 చ.కి.మీ)

* రామ్‌పహార్–సీతాపహార్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (10 చ.కి.మీ)

* చౌనతి వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (90 చ.కి.మీ)

* చిమ్‌బుక్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (30 చ.కి.మీ)

* హిమచారి వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (20 చ.కి.మీ)

* తెక్‌నాఫ్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (100 చ.కి.మీ)

* సంగు మాతాముహారి వన్యప్రాణి సంరక్షణ కేంద్రము, బంగ్లాదేశ్ (960 చ.కి.మీ)

**ముగింపు:**

సింధు–గంగా మైదాన ప్రాంతాలు కేవలం భారతదేశానికి వెన్నెముక లాంటివి మాత్రమే కాదు, అవి లేకుంటే మన దేశ జనాభాను పోషించడం కష్టమయ్యేది. అవి కేవలం మన దేశానికే కాకుండా మన సరిహద్దుల్లో ఉన్న పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లకు కూడా చాలా ముఖ్యమైన వనరులుగా ఉన్నాయి. ఎన్నో వైవిధ్యభరితమైన శీతోష్ణస్థితులకు, సంస్కృతులకు, వృక్ష, జంతుజాలానికి అవి నెలవుగా ఉన్నాయి. ఆ ఘనమైన వారసత్వాన్ని పరిరక్షించుకోవడం దాని మీద ఆధారపడుతున్న మన ప్రభుత్వాలు, ప్రజల బాధ్యత. వాటి సంరక్షణకు తగిన ప్రాధాన్యత ఇవ్వనట్లయితే, భవిష్యత్తులో అతి సారవంతమైన నేలల్లో కొన్ని కనుమరుగయ్యే ప్రమాదముంది. ✸